# 2025

## చిమ్మని మనోహర్

### జూన్ 3, 2025.

ఎదురుగా గోడమీద మెరుస్తోన్న త్రీ డైమెన్షనల్ పెయింటింగ్ కమ్ కేలెండర్ వైపు చూసాడు నందూ.

ఆరోజు నందూ శశిల పెళ్లిరోజు. చూస్తుండగానే మరో సంవత్సరం గడిచింది!?

శశితో తనకు పెళ్ళయి అప్పుడే మూడేళ్ళయింది. ఎంత వేగంగా గడిచిపోతున్నాయి రోజులు! అతనికే ఆశ్చర్యమనిపించింది.

తెల్లటి హికాటన్ నిక్కర్ తప్ప అతని ఒంటిమీద ఏమీలేదు. అవటానికి జనవరి నెలే అయినా మినిమమ్ నలభై ఆరు డిగ్రీల సెల్సియస్ వుంది టెంపరేచర్. అంత వేడిని, ఎన్నో రకాల పొల్యూషన్లనీ తట్టుకోవడానికి ప్రత్యేకంగా రూపొందించిన ఆర్టిఫిషియల్ కాటన్ గుడ్డల్నే ఇప్పుడు అందరూ విధిగా వాడుతున్నారు. కాస్తంత తేడాతో దాన్నే ఆడాళ్ళకు షికాటన్‌గానూ, మగాళ్లకు హికాటన్‌గానూ వివిధ డిజైన్లలో అమ్ముతున్నారు.

నందూ ఆఫీసునుంచి వచ్చి అరగంటపైనే అయింది. శశిని కూడా తొందరగా రమ్మని చెప్పాడు. కానీ ఇంకా రాలేదు.

వూరికే సిటిజన్‌షిప్ ఇస్తూ పిల్చినా ఎవరూ వెళ్లడంలేదు. మొన్నటిదాకా ఎయిడ్స్‌తోనూ, ఈ మధ్య స్కిన్‌క్యాన్సర్‌తో అమెరికాలో చనిపోతున్నవాళ్ళ సంఖ్య వందల్లోవుంటోంది

టీవీలోని ఇన్‌బిల్ట్ ఎలెక్ట్రానిక్ డిజిటల్ క్లాక్ వైపు అసహనంగా చూసాడు నందు.

ఆరు!

అపార్ట్‌మెంట్స్‌లోని అన్ని ఫ్లాట్స్‌లోనూ అప్పటికే లైట్లు వెలుగుతున్నాయి. లేచి స్విచాన్ చేసాడు. మిల్కీ వైట్ వెలుగుతో గదంతా నిండిపోయింది. కిటికీ దగ్గరకెళ్లి కింద మెయిన్ గేట్లోంచి అపార్ట్‌మెంట్స్‌లోకి వస్తున్న వాళ్లని చూసాడు.

ఊహూ శశి రావడంలేదు.

అయినా ఈ 31వ ఫ్లోర్ నుంచి కిందెక్కడో వస్తున్న వాళ్ళని గుర్తించడమేంటి నా బొంద ముక్కు మీదకు జారుతున్న స్పెక్ట్స్‌ను సర్దుకుంటూ మనసులో అనుకున్నాడు నందూ.

ఇంతలో కరెంట్ పోయింది.

బీప్.. బీప్..మని కాషన్ అలార్మ్ ఇస్తూ గదిలోని ఆక్సీ కండిషనర్ ఆగిపోయి ఎమర్జెన్సీ ల్యాంప్ వెలిగింది.

గబుక్కున మెడకు వేలాడుతున్న పోర్టబుల్ ఆక్సీమాస్క్‌ను ముక్కుమీదకు లాక్కున్నాడు నందూ. ఈ అరగంటలో ఇలా కరెంట్ పోడం ఇది మూడోసారి. కరెంట్ ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తుందో ఎవరికీ తెలియదు!కరెంట్ లేకపోతే ఆక్సీ కండిషనర్ పని చేయదు. అది పని చేయనప్పుడు ఆక్సీమాస్క్‌ను పెట్టుకోక తప్పదు!

గాల్లో అతి తక్కువ శాతం వున్న ఆక్సిజన్‌ను మిగిలిన విషవాయువుల నుంచి వేరుచేసి ఊపిరి పీల్చుకోవడమన్నది ఈకాలంలో అసాధ్యం!

ఆక్సిజన్ అనగానే ట్యాంక్‌లో ఆక్సిజన్ లెవెల్ చెక్‌చేసి చాలా రోజులైందన్న విషయం గుర్తొచ్చింది నందూకి.


షిట్ అనుకుంటూ లేచి బాల్కనీ చివర్లో మెయిన్ స్టోరేజీ ట్యాంక్‌కున్న ప్రెషర్ గేజ్‌ని

నొక్కి చూసాడు. రెడ్‌మార్క్ చూపిస్తోంది గేజ్. అంటే ఇంకో వారంకంటే రాదన్న మాట.

ఏదీ లేకపోయినా బ్రతగ్గలంకానీ ఆక్సిజన్ లేకుండా ఎలా!

ఓ 30 ఏళ్ళ క్రితం వాతావరణంలో ఆక్సిజన్ పుష్కలంగా వున్నప్పుడు ఆత్మహత్యచేసుకోవడానికి వురి పోసుకోవడమో, నిద్రమాత్రలు మింగడమో, రైలుకింద పడడమో చేసేవాళ్ళుట. ఆత్మహత్య చేస్కోడం ఎలా అనే విషయంపై కూడా ఎన్నో పుస్తకాలు అచ్చయ్యాయట!

అయితే ఇప్పుడంత శ్రమ అవసరంలేదు. ఇంట్లో కరంట్ పోయినప్పుడు ఆక్సిమాస్కులను కూడా తాపీగా అలా బయటకు విసిరేస్తే చాలు నిముషాల్లో ఊపిరాడక చస్తారు. ఇప్పుడు టెర్రరిస్టులు కూడా ఒకప్పటి ఎకె47



, ఇప్పటి జీ ఫిఫ్టీనైన్‌నో వుపయోగించి బుల్లెట్లను అనవసరంగా వేస్ట్ చేసుకోవడంలేదు. చంపదల్చుకున్నవాళ్ళని కొంచెం దూరంగా తీసుకెళ్లి ఆక్సీమాస్కులను లాక్కుని వదిలేస్తున్నారు అంతే!

ఆలోచిస్తూ తనలో తానే నవ్వుకున్నాడు నందూ.

జయ్ మని శబ్దం చేస్తూ మళ్ళీ ఆక్సీ కండిషనర్ ఆన్ అయింది.ముక్కుమీద నుంచి మాస్కును తీసేసి కొంచెం రిఫ్రెష్‌గా ఫీలయ్యాడు నందూ.

అసలు ఇవాళంతా బయటే ఎక్కడైనా గడపాలని ముందు ప్లాన్ చేసాడు. అనుకోకుండా దేశమంతా పెట్రోల్ అమ్మకాల్ని నిరవధికంగా నిలిపేస్తూ గవర్నమెంట్ ఆర్డర్స్ జారీ అవడంతో అనుకున్న ప్రోగ్రాం కాస్త ఫెయిలయింది.

దేశంలో అంచనాకు మించి పెట్రోలు వాడకం అయ్యిందని ఈ నిర్ణయం. మళ్ళీ అమ్మకం ఎప్పుడు ప్రారంభించేదీ ఎవరికీ తెలీదు.

ఈరోజుల్లో బయటికెక్కడికైనా జాలీగా తిరగాలంటే సొంత వెహికిల్స్ అయితేనే సౌకర్యంగా వుంటుంది. బస్సుల్లో, ట్రైన్లలో కిక్కిరిసిన జనం మధ్య ప్రయాణం చేసి మాడిపోయిన మొహాల్తో వళ్లంతా చమట వాసనతో ఇక హాలిడే స్పాట్లో ఎవరైనా ఏం ఎంజాయ్ చేయగలరు?

కానీ ఈ రోజుల్లో సొంత వెహికిల్స్‌ను బయటకు తీయడమే అరుదు. సినిమాకో, షికారుకో,ఏదైనా ఫంక్షన్‌కో కాస్త ఫ్రెష్‌గా వెళ్లి రావాలనుకుంటున్నప్పుడో తప్ప స్వంత వెహికిల్స్‌ను ఎవరూ వాడ్డంలేదు.

అవును మరి లీటరుకు ఆరొందల రూపాయలున్న పెట్రోలును లీటర్ల కొద్దీ ఎవరు వాడగలరు. అయినప్పటికీ దేశంలో పెట్రోల్ సరిపోవడంలేదు.

నిజమే! వంద కోట్లు దాటిన జనాభాకు ఒక్క పెట్రోలేంటి ఏదీ సరిపోదు..

ఇద్దరూ లీవ్ పెట్టేసి ఇంట్లోనే గడుపుదామను కుంటే శశి ఒప్పుకోలేదు. ఇంట్లో గడపటానికి అనవసరంగా లీవ్ఎందుకు వేస్ట్ చేయడం అని.

నందూ ఆలోచనలకు బ్రేక్‌వేస్తూ కాలింగ్‌బెల్ మోగింది. లేచి తలుపు తీసాడు.

లోపలికి వస్తూనే ముక్కుమీదనుంచి మాస్క్‌ను కిందికి వదిలి సారీ నందూ ఏమైందంటూ ఏదో చెప్పబోయింది శశి.

నందూ ఏమీ చెప్పనీయలేదామెను. డోర్ దగ్గరే రెండు చేతులూ ఆమె నడుం చుట్టూ బిగించి ఆమె పెదాలను తన పెదాల్తో మూసేసాడు.

వాళ్ళిద్దరి బరువును మోయలేక డోర్ అదే మూసుకుంది.

కొన్ని క్షణాలు వాళ్ళిద్దరి ఉచ్ఛ్వాస నిచ్ఛ్వాసల శబ్దాల్తో నిండిపోయిందా గది. జయ్ మని ఆక్సీ కండిషనర్ చేసే శబ్దం కూడా ఆ శబ్దాల్లో కల్సిపోయి అసలు విన్పించలేదు.

మెప్ ఏయ్ మెప్... ఒక వదులు!

"ఊహూ వ్ఁవ్ఁచ్"

ఎలాగో వదిలించుకుంది శశి.

గ్రే కలర్ షికాటన్ షర్ట్ షల్వార్‌లో వుందామె. స్ట్రెయిట్ బాబ్డ్ జుట్టు సిల్కులా మెరుస్తోంది.

ఇద్దరూ ప్లాస్టిక్ మ్యాట్‌మీద వేసిన తెల్లటి కుషన్లమీద గోడకి ఆనుకుని కూర్చున్నారు.

"ఊ ఇప్పుడు చెప్పు ఏమయిందో" అడిగాడు నందూ.

"మా కొలీగ్ రమకు గ్రీన్‌కార్డ్ శాంక్షనైంది"

"ఓఫ్ రియల్లీ లక్కీ.. కంగ్రాట్స్ చెప్పు".

గ్రీన్‌కార్డంటే అమెరికన్ సిటిజన్‌షిప్పేమీకాదు. ఆ మాటకొస్తే ఇప్పుడు అమెరికాలో వూరికే సిటిజన్‌షిప్ ఇస్తూ పిల్చినా ఎవరూ వెళ్లడంలేదు. మొన్నటిదాకా ఎయిడ్స్‌తోనూ, ఈ మధ్య స్కిన్ క్యాన్సర్‌తో ప్రతిరోజూ అక్కడ చనిపోతున్నవాళ్ళ సంఖ్య వందల్లో వుంటోంది. అటువంటప్పుడు ఇంక అమెరికాకు వెళ్లేదెవరు?

జనాభా వందకోట్లకు చేరినప్పట్నుంచి భారత ప్రభుత్వం పిల్లల్ని కనే విషయంలో కఠినమైన ఆంక్షలు విధిస్తూ ఎమర్జెన్సీ ప్రకటించింది. గర్భం దాల్చడానికి ఈ గ్రీన్‌కార్డ్ రూపంలో గవర్నమెంట్ పర్మిషన్ ఇస్తుంది.

గ్రీన్‌కార్డ్ పొందకుండా ఏ జంటా పిల్లల్ని కనడానికి వీల్లేదు. ఈ కార్డ్‌కోసం ముందుగా అప్లయి చేసుకోవాల్సి వుంటుంది. అది శాంక్షనయ్యేది ఏ మూడేళ్ళకో నాలుగేళ్ళకో! అది కూడా కేవలం ఒక్క సంతానాన్ని కనడానికి!

డెలివరీ తరువాత మూడ్రోజుల్లోనే భార్యభర్యలిద్దరికీ ఇంక పిల్లలు కలక్కుండా ఆపరేషన్ చేసేస్తారు. ఇక రీకేనలైజేషన్ అన్న ప్రసక్తేలేదు.

ప్రైవేట్ ప్రసూతి నర్సింగ్‌హోమ్‌లన్నింటినీ బేన్ చేసారు. ఏ విషయంలోనైనా పొలిటికల్ లీడర్ల ఇన్‌ఫ్లుయెన్స్ నడుస్తోంది కానీ ఈ ఒక విషయంలో మాత్రం వాళ్లేమీ కల్పించుకోవడంలేదు.

పిల్స్, లూప్‌లు,కండోమ్స్‌లకుకూడా కాలం చెల్లింది. నెలనెలా హెల్త్ డిపార్ట్‌మెంట్‌వాళ్లే ఇంటింటికీ వచ్చి మెచ్యూర్ అయిన అమ్మాయి మొదలుకుని ప్రతి స్త్రీకి గర్భం రాకుండా డిఫెర్టి అనే ఇంజక్షన్ చేస్తారు. గ్రీన్‌కార్డ్ పొందినవాళ్ళను, ఆపరేషన్ చేయించుకున్న స్త్రీలను మాత్రం వదిలేస్తారు.

దీన్నుంచి తప్పించుకోవడానికి వీల్లేకుండా కార్డు సిస్టం ఒకటి ఏర్పాటు చేశారు. ఇన్స్‌పెక్షన్‌కు వచ్చినప్పుడు వాళ్ళకు నెలనెలా ఇంజక్షన్ చేయించుకున్నట్లు నమోదు చేయించిన కార్డు చూపించాల్సి వుంటుంది.

"ఏయ్ ఏంటాలోచిస్తున్నావ్" అంటూ శశి అతని వళ్లోకి వాలిపోవడంతో తన ఆలోచనల్లోంచి బయటపడ్డాడు నందూ.

"ఏం లేదు అవునూ రమ నీకంటే ముందే అప్లయి చేసిందా?"

"అవును ఆర్నెల్లముందు!"

"సో మనం కూడా ఇంకా ఆర్నెల్లాగాలన్నమాట!"

"ఎందుకో"నందూ మెడ చుట్టూ రెండు చేతులువేస్తూ గారంగా అడిగింది శశి.

"ఎందుకేంటి మనకూ ఓ పాప వస్తుంది"

ఆమె ముఖం మీదకు వంగుతూ ఇంకేమీ మాట్లాడనీయలేదు నందూ.

నెమ్మదిగా నందూని వదిలించుకుని బాత్రూంలోకి దూరింది శశి.

పది నిముషాల తరువాత ఫ్రెష్‌గా స్నానంచేసి బయటకొచ్చిన శశిని చూసి తన కళ్ళని తానే నమ్మలేకపోయాడు.

తెల్లటి చీర జాకెట్టుతో మెరిసిపోతోంది శశి!

ఒక్క ఉదుటున ఆమెను అందుకోబోయాడు.

"దగ్గరికి రావద్దు ప్లీజ్" శశి అడ్డంగా తలవూపుతూ అంది.

"ఏం" కొంచెం అనుమానంగా మరి కాస్త భయంతోనూ అడిగాడు నందూ.

"ఇప్పుడు నువ్వు దగ్గరకొస్తే ప్రమాదం" పడుకోబోయేముందు మళ్లీ స్నానం చేయడానికి నీళ్లులేవు"

"ఓహ్. బతికించావు రెడ్‌ఫ్లాగ్ ఏమో అనుకుని హడలిచచ్చాను"

బిగ్గరగా నవ్వుతున్న నందూని బాత్రూంలోకి తోసేసి కిచెన్‌లోకి నడిచింది శశి.

సోలార్‌స్టవ్‌పై ఫ్రైడ్ విటమిన్ కట్‌లెట్స్, ప్రొటీన్ పేస్టులను రెండునిముషాలపాటు వేడి చేసింది శశి. కట్టెలపొయ్యిలు, కరెంట్ స్టవ్‌లు, గ్యాస్‌స్టవ్‌లు వంటివేమీ లేవిప్పుడు. సోలార్ ఎనర్జీని గ్రహించడానికి ప్రతి ఇంటిపైనా టివి ఆంటెన్నా



## రిజర్వ్

ఒక పెద్ద హోటల్‌లోకి వెళ్ళాడు రేవంత్. వెయిటర్‌ను పిల్చి అతని చేతిలో పది రూపాయలు పెట్టి "సాయంత్రం నేనిక్కడకు ఇద్దరు అమ్మాయిలతో వస్తున్నాను!" అన్నాడు.

టేబుల్ రిజర్వ్ చెయ్యాలాసార్?" అన్నాడు వెయిటర్.

"కాదు! అప్పుడు ఇక్కడ అన్ని టేబుల్స్ రిజర్వ్ అయిపోయాయని చెప్పాలి!" అన్నాడు రేవంత్.

—జోకర్ (హైదరాబాద్)




## బహుమతి

ఈ సంవత్సరము విడుదలైన కృష్ణ చిత్రం పచ్చని సంసారం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. మొదట్లో ఆ చిత్రాన్ని అనుకున్న రీతిలో కొనడానికి ఎవరూ రాకపోవడంతో నిర్మాతే (రెండు మూడు ఏరియాలు తప్ప) విడుదలచేసి పాపం బయ్యర్స్ ముక్కుమీద వేలు వేసుకుని 'అయ్యో' అనుకునేలా కనక వర్షాన్ని అందుకుంటున్నాడు.

అందుకేనేమో ఓ మారుతీ కారుని డేషింగ్ హీరోకి కానుకగా ఇచ్చాడు.

—ఉమాహరి





బాబయ్యా

"మీ ఇంటికి కాలింగ్ బెల్ పెట్టించండి స్వామీ..."

"దాంతో నీకేంటీ పని?"

"నన్నెక్కువగా అరవకూడదని చెప్పారండీ డాక్టరుగారూ..."

???

—పద్మశ్రీ (మాణిక్యారం)

లాంటిదే మరోటి వుంటుంది. ఇది ఫోటో ఎలక్ట్రిక్ ఎఫెక్టు ద్వారా సోలార్ ఎనర్జీని ఎలక్ట్రిక్ ఎనర్జీగా మారుస్తుంది. కిచెన్‌లో స్టవ్, ఎమర్జెన్సీ ల్యాంప్‌వంటివి ఈ ఎనర్జీతోనేపని చేస్తాయి.

వేడి చేసిన పదార్థాల్ని ఫుడ్‌టిన్స్‌లో సర్దేసింది శశి.

ఇంతలో నందూ కూడా స్నానం చేసి వచ్చాడు.

వస్తూనే "ఏంటి సంగతి నీవు బకెట్ నీళ్ల స్నానం చేసి నాకు మాత్రం అరబకెట్ వుంచావు" అంటూ అడిగాడు,

"అబ్బో స్నానం స్పాంజ్‌తో తుడ్చుకోవడమేగా అమాత్రం చాల్లే"

"ఏం నీకు మాత్రం అరబకెట్ సరిపోవా?"

"ఆడాళ్లకు సరిపోవు. ఎందుకు ఎలా అని మాత్రం అడక్కు" చిరునవ్వుతో జవాబిచ్చింది శశి. నందూ ఇంకేమీ మాట్లాడలేదు.

ఇద్దరూ డైనింగ్ ప్యాడ్ పర్చుకుని ఎదురెదురుగా మ్యాట్స్‌పై బాసింపట్టు వేసుక్కూర్చున్నారు. ప్యాడ్‌మీద చిన్నచిన్న ఫుడ్ టిన్స్‌వున్నాయి. వాటిల్లోంచి వేడివేడి ప్రొటీన్ పేస్ట్‌లను, ఫ్రైడ్ విటమిన్ కట్‌లెట్స్‌ను ప్లేట్లలో వడ్డించింది శశి.

నంజుకోవడానికి కార్బోహైడ్రేట్ క్లిప్స్‌లను, బికాంప్లెక్స్ రోల్స్‌ను వేసింది.

అయిదు నిముషాల్లో భోజనం ముగించి హాల్లోనే ఓ చివర్న కర్టెన్స్‌తో సెపరేట్‌చేసిన బెడ్‌రూంలోకి చేరారు నందూ.

బెడ్రూంలో కాట్‌వంటిదేమీ లేదు. ఆమాట కొస్తే ఇప్పుడువుడెన్ ఫర్నిచర్ అంటూ అసలెక్కడ లేదు. ఎవరింట్లోనైనా కాట్స్‌డైనింగ్ టేబుల్‌వంటివి ఏదైనా వున్నాయా అంటే అవి 30 ఏళ్ళ క్రిందటన్నమాట!

30 ఏళ్ళ క్రితం భూమ్మీద వున్న అడవుల్లో కేవలం పదిశాతం అడవులు మాత్రం మిగిలాయి. వాటిని ప్రొటెక్టెడ్ ఏరియాల కింద కట్టుదిట్టమైన సెక్యూరిటీని ఏర్పాటు చేసి కాపాడుతున్నారు.

కర్టెన్ల మధ్య నేలమీదే వెడల్పాటి పరుపుమీద పాలనురగలాంటి తెల్లటి బెడ్‌స్ప్రెడ్ పర్చివుంది. దానిమీద నాలుగు తెల్లటి దిళ్ళ నీట్‌గా సర్ది వున్నాయి. పక్కనే బెడ్‌ల్యాంప్ ఎదురుగా టీవీ వున్నాయి.

గోడకేవున్న బుక్‌షెల్ఫ్ తిలక్, బుచ్చిబాబు,యండమూరి మొదలైన పాతతరం వాళ్ళపుస్తకాల్తో నిండివుంది.

టీవీ ఆన్‌చేసి వెళ్ళి బెడ్‌మీద గోడను ఆనుకుని పడుకున్నాడు నందూ. (డెయిలీ పొల్యూషన్ రిపోర్ట్ వస్తోంది టీవీలో)

"ఆకాశం రేపు చిక్కటి పొగమంచుతో నిండి వుంటుంది. సల్ఫ్యూర్ డయాక్సయిడ్ మేఘాలు భూమికి 30 అడుగుల ఎత్తువరకు కిందకు దిగి సుమారు నాలుగు గంటల ప్రాంతంలో విడిపోతాయి. ఆ తరువాత కొంచెంసేపటికి నైట్రోజన్ డయాక్సయిడ్ పొగలు కమ్ముకుని తొందరగా చీకటి పడుతుంది"

స.చ.శ.షలను ఏమాత్రం తేడా లేకుండా ఒకే విధంగా ఉచ్చరించే ఎనౌన్సర్ భ్రాంతిరూప్ తన మానావ తాను గంభీరంగా చదువుకుపోతున్నాడు.

"పర్యావరణంలో మార్పులొచ్చినా ప్రళయమొచ్చినా మన దూరదర్శన్‌మాత్రం బాగుపడదు.షిట్ అంటూరిమోట్ కంట్రోలర్‌తో టీవీ ఆఫ్ చేసాడు నందూ.

ఒక్కసారిగా కొలోన్ సుగంధం ముక్కుకి తగిలేసరికి పక్కకి తిరిగి చూసాడు.

శశి!

అమాంతం మీదకు లాక్కున్నాడు. అతనిమీద అడ్డంగా పడిపోయి అలాగే వుండిపోయింది శశి.

"దొంగా పనంతా అయిపోయిందా?"

"పనేముంది అన్నం వండడమా కూరలు చేయడమా ఈ విషయంలో మటుకు మా ఆడాళ్ళకు శ్రమ తప్పింది బాబూ!"

"ఇంకోటి మర్చిపోయావ్ వాలుజడలు, సిగముళ్లలేవు. ఉఫ్స్ డిప్రెటింగ్‌లే. పాత సినిమాల్లో శ్రీదేవిలా నీ జుట్టు ఇక్కడదాకా వుంటే ఎంత బాగుండేది అంటూ అక్కడ గిల్లాడు నందూ.

"ష్ష్ అబ్బ ఏంటిది?" చిరుకోపంతో అంది శశి.

"ఏమీలేదుగానీ ఈ చీరలో ఎంత బాగున్నావో తెలుసా" మాట మార్చాడు నందూ.

"నిజంగానే లేకపోతే గ్యాసా?"

"రియల్లీ ఐ మీనిట్ కానీ ఏం లాభం ఈ సంవత్సరం మొత్తంలో ఇది రెండోసారనుకుంటాను నీవు చీర కట్టడం నీ బర్త్‌డే రోజు మళ్ళీ ఇవాళ"

"ఏం చీరో బాబూ పెద్ద ఇన్‌కన్వీనియెంట్ అందుకే అవుట్‌డేట్ అయ్యాయి"

"మీరు వేస్తున్న ప్యాంటు షర్టులు షర్ట్ షల్వార్‌లు మాకు పెద్ద ఇన్‌కన్వీనియెంట్"

"షటప్"

"నీవే మూసెయ్యి" పెదవుల్ని సున్నాలా చుట్టాడు నందూ.

అలాగే చేసింది శశి.

కొన్ని క్షణాలు వెచ్చటి ఆవిర్లు పోట్లాడుకున్నాయి.

"హు ఈ స్పెక్ట్స్ తీసి పక్కకు పెట్టరాదూ. అతని మొహం మీద నుంచి వాటిని లాగేస్తూ బెడ్‌పక్కన తనవైపు పెట్టుకుంది శశి.

"అరే నాకు సరిగా కనిపించదు"కంగారుగా అన్నాడు నందూ.

"ఇప్పుడేం కనిపించాల్సిన అవసరంలేదు"

"ఇట్సాల్‌రైట్ కన్పించకపోతే పోనీలే. బ్రెయిలీ ఉండనే వుంది!" శశి వంటిమీద తడుముతూ అల్లరిగా అన్నాడు నందూ.


"ష్ ష్ సరేగానీ మాస్క్‌లు తెచ్చి దగ్గరుంచు. ఎందుకైనా మంచిది"అంది శశి.

"ఏమీ అవసరంలేదు" బెడ్‌ల్యాంప్ ఆఫ్‌చేసాడు నందూ.

నెమ్మదిగా వాళ్లిద్దరి వంటిమీద గుడ్డలన్నీ బెడ్‌పక్కనే కుప్పగా పడిపోయాయి. చీకట్లో అతని చేతులు, పెదాలు ఆమె వంటిపై ఎక్కడెక్కడో ఏమేమో చేస్తోంటే అతనికి మరింతగా దగ్గరగా అతుక్కుపోయిందామె.

"బీప్ బీప్"

కరెంట్ పోవడంతో కాషన్ అల్లార్మ్ ఇష్యూ... ఆక్సీ కండిషనర్ ఠక్కున ఆగిపోయింది. ఒక్క ఉదుటున లేచాడు నందూ. చీకట్లోనే తడుముకుం






ధ—న—మ


సంగీతంలో సంచలనం సృష్టించిన శంకర్ జైకిషన్లు అప్పట్లోనే రెండున్నర లక్షలు తీసుకున్నారు. (అప్పట్లో అది పెద్ద మొత్తం).

అయితే నదీం, శ్రవణ్‌లు ఏసంగీత దర్శకులు తీసుకోనంత మొత్తంలో 20 లక్షలు తీసుకుని సంచలనం సృష్టిస్తున్నారు

—స్టార్

# హృదయ వేదం

## రచన: రావులపాటి సీతారాంరావు




ప్రాప్తిస్థానం:
ఎమెస్కో బుక్ డిస్ట్రిబ్యూటర్స్
ఏలూరు రోడ్డు
విజయవాడ 520 002
పేజీలు: 260, వెల:35 రూ.

మంచి రచయిత అన్నవాడికి ముఖ్యం మూడు గుణాలుండాలి. మానసికమైన ఒంటరితనం... ప్రజా విధానాన్ని, మనిషి స్వభావాన్ని, పై మెట్టు మీదనుంచి గమనించే సామర్థ్యం... సాటి మనిషి మంచితనం మీద నమ్మకం, విశ్వాసం!

పైకి ఎంత సరదాగా తిరిగినా, ఈ ఒంటరితనం, గమనించే గుణం లేకపోతే రచయిత మీడియోకార్‌గా పుట్టి — అడ్వర్టైజ్‌మెంట్‌లమీద బ్రతికి — ఫ్రస్ట్రేషన్‌తో ఛస్తాడు.

రావులపాటి సీతారాంరావు గార్ని చూస్తే — మనిషిలో ఇంత ఆర్ద్రతా భావం, ప్రపంచంలోని మానవ జాతిపట్ల ఇంత విశ్వాసం, అన్ని భావాలకూ అతీతమైన వేదాంత స్వభావం వున్న మనిషిగా అగుపించరు. చిరునవ్వు మడతలో ఇవన్నీ కప్పివుంటాయి కాబోలు. చాలాకాలం క్రితం నేనో గజల్ విన్నాను. 'దిన్ ఖాలీ ఖాలీ బర్తన హై...' (ఈ ప్రపంచంలో నేనొక్కణ్ణే... ఒంటరిని... ప్రొద్దున్న సాయంత్రం మధ్యాహ్నంకూడా...! 'పగలు' ఖాళీ అయిపోయిన సీటు లాటిది— రాత్రి 'చీకటి' వచ్చి దాంట్లో కూర్చుంటుంది). ఈ రకమైన ఒంటరితనం ఈ నవలలో కనిపిస్తుంది. అంతేకాదు. ఆ ఒంటరితనాన్ని ఛేదించే ప్రయత్నం కూడా వుంది., అది వైరాగ్యం కాదనీ, వేదాంతమని రచయిత తన నవలలోనూ, పబ్లిషరు కవరు పేజీ పైనా చెప్పేరు.

'వేదాంతం వేరు. వైరాగ్యం వేరు! ఆశావాదంలోంచి వచ్చేది వేదాంతం. నిరాశావాదపు పరాకాష్ట వైరాగ్యం...' అని ఒక యోగి కార్తికేయకు చెపుతాడు. 'ప్రియురాలు పిలిచె' నవలలో! ఒక మనిషి ఏ కారణాలవల్ల... సందిగ్ధంలో పడి కొట్టుకుపోయి, బాధల్ని, సమస్యల్ని అధిగమించ లేక 'జ్ఞానం'కోసం పరితపించి హిమాలయాలకో, అడవులకో వెళతాడో — ప్రియురాలు పిలిచే నవలలో కన్నా బాగా — ఆ కారణాల్నీ, వాతావరణాన్నీ, కాన్ఫ్లిక్ట్స్ నీ సీతారాంరావు గారు సహేతుకంగా వ్రాయగలిగినందుకు ఈర్ష్యగావుంది!

ఈ నవలలో మొదటి సగభాగం పేజీల్లో గొప్ప హ్యూమర్ డ్రామా వుంది. వంశీ, రాధ ప్రేమికులు. రాధని తప్పనిసరి పరిస్థితుల్లో 'ఆలస్యం' లేకుండా చేసుకోవలసిన అవసరం వంశీకి వుంది. కానీ అప్పుడే అతడికి తనని కబళించబడుతున్న మృత్యువు సంగతి తెలుస్తుంది.

రాధ తల్లి కాకుండా తప్పించుకునే మార్గాన్ని వప్పుకోదు. పెళ్ళి జరిగిపోతుంది. తరువాత మొదటి రాత్రి స్నేహితుల అల్లరి బయట. మృత్యువు లోపల.

ఈ రహస్యం గౌతమ్ కొక్కడికే తెలుసు. బయటకు చెప్పలేదు.

తెల్లవారు ఝామున రాధ శోభనం గదిలోంచి బయటకు వస్తుంది. గౌతమ్ ఆమె వైపు చూస్తాడు. 'అంతా అయిపోయింది' అంటుంది నిర్లిప్తంగా.

పెళ్ళికి వచ్చినట్టే చావుకి కూడా వూరూ వాడా తరలివస్తుంది.

ప్రేక్షకుడైన గౌతమ్ — ఈ సంఘటనతో గౌతముడవుతాడు. ప్రేమించిన శ్వేతనీ — బంధువుల్నీ వదిలి — సత్య శోధనకి బయల్దేరతాడు. వెండితెర మీద చూడటానికి కథ మిగిలేదు.

జీవితం వుంది.

శోధన వుంది.

ఈ నవలలో గొప్పతనమంతా పాత్రల పోషణలోనూ — సన్నివేశచిత్రణద్వారా పాత్రల ఉదాత్తత చెప్పటంలోనూ వుంది. అన్నిటికన్నా ముఖ్యంగా — ఇటీవలి ఆధునిక నవల కోల్పోతున్న 'వాతావరణం' వుంది.

ఈ నవలకీ — 'బ్రతుకు బొంగరం' నవలకీ గౌతమ్ ఆత్మవిమర్శ నైనంలో పోలిక కనిపిస్తుంది. ఆ నవలలో వున్న సిన్సియారిటీ మళ్ళీ ఇన్నేళ్ళ తరువాత వ్రాసిన ఈ రచనలో వుంది. సెక్సూ, వయిలెన్సు లేని నవల ఇది. కొందరు పాఠకులకు విపరీతంగా నచ్చుతుంది.

ఆ కొందరు — ఎందరు? అన్న దాని మీద తెలుగు నవల భవిష్యత్తు ఆధారపడివుంది.

— యండమూరి వీరేంద్రనాథ్ *

టూ అలవాటుప్రకారంగా వెళ్లి హాల్లో హేంగర్స్‌కి వున్న మాస్కులందుకుని ఒకటి తన ముక్కుకు తగిలించుకుని రెండోది శశికిచ్చాడు.

"నేనప్పుడే చెప్పాను మాస్కులు దగ్గరుంచమని' అంది శశి.

"చెప్పావులే మాబాగా" వెల్లకిలా పడుకంటూ కోపంగా అన్నాడు నందూ. మాంచి సమయంలో ఇలా అయినందుకు కోపంగా వుంది నందూకు.

కోపం పోగొట్టడానికి అతనిమీద వాలిపోయి మెమ్మదిగా ఛాతీమీద చూపుడువేలితో రాయడం మొదలుపెట్టింది శశి.

కొంచెంసేపు ఏమీ మాట్లాడలేదు నందూ.

"శశీ"

"ఊ"

"నీకు తెల్సా ఇటువంటి పరిస్థితులు భవిష్యత్తులో ఏర్పడకూడదనే 33 ఏళ్ళక్రితం ఇదేరోజు నూట యాభై దేశాల ప్రతినిధులు రియోలో ఒక్కచోట సమావేశమయ్యారు.

"కానీ ఏం లాభం. రెండేళ్ళపాటు ప్లాన్‌చేసిన ఆ సమావేశం అభిప్రాయభేదాలతో రొటీన్‌గా చాలా పేలవంగా ముగిసింది"

"ఒక్కొక్కరు రెండు చెట్లు నాటడానికి ఆరోజుల్లో బద్దకించారు. ధనిక దేశాలు టన్నులకొద్దీ టాక్సిక్ కెమికల్స్‌ను నదుల్లోకి, విషవాయువుల్ని గాల్లోకి వదలడం మానలేదు! బీద దేశాలు చెట్లని నరకడమూ, లెక్కకు మించి పిల్లల్ని కనడమూ మానలేదు. అప్పటినుంచి అందరూ కల్సి జాగ్రత్త పడినట్లయితే ఎంత బాగుండేది"


కరెంటొచ్చింది.

మళ్ళీ ఆక్సీ కండిషనర్ జయ్ మంటూ పని చేయడం మొదలుపెట్టింది.

వెంటనే రెండు మాస్కులు తీసేసి ఈసారి జాగ్రత్తగా బెడ్‌పక్కన పెట్టుకున్నాడు నందూ.

అతని రెండు చేతులూ శశి చుట్టూ బిగుసుకున్నాయి మళ్ళీ!

*






ఎస్టీ

"ఏంటయ్యా సర్వరూ! బిల్లు చివర్లో 'ఎస్‌టి' అని వేశారు? సేల్ టాక్సా?"

"కాదండి. అది సర్వర్ టిప్స్

—పద్మశ్రీ (మాణిక్యారం)

